# ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267



## విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546



సంపుటి : 15 సంచిక : 297 మంగళవారం 16-06-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


# పేదింటి ఆడబిడ్డలకు అండగా ప్రజా ప్రభుత్వం

## పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి






సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ప్రజా ప్రభుత్వంలో ప్రతి అర్హులైన కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలి పారు. సోమవారం బాలసము ద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 106 మంది లబ్ధిదారులకు రూ. 1,06,12,296 విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. మహిళా సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

పశ్చిమ నియోజకవర్గంలో సంక్షేమ పథకాల అమలులో పార్టీలకు అతీతంగా వ్యవహరి స్తున్నామని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజ నాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి నెల రెండు పర్యాయాలు సీఎం సహాయనిధి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యాన్ని లేదా తమ డివిజన్ల లోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతిని ధులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి మధ్యవర్తులు, దళారులను నమ్మవద్దని, ప్రతి పథకం పూర్తిగా ఉ చితంగానే అమలు అవుతోందని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ఈ నెలలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు తన ఓటరు వివరాలను తప్పని సరిగా పరిశీలించి నమోదు చేసుకోవా లని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందడంలో భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకో వడం అవసరమని తెలిపారు. ప్రజలు ఓటరు నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతా యుతంగా పాల్గొనాలని కోరారు. పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరే వరకు ప్రజాప్రతి నిధులు నిరంతరం కృషి చేస్తారని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ పట్ల గర్విస్తున్నాం : మోదీ

(ఢిల్లీ)



దేశంలోని ప్రజలందరికీ తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి గత 12 ఏళ్లుగా ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఆరోగ్యకరమైన భారత్‌ను నిర్మించేందుకు భవిష్యత్తులోనూ ఇటువంటి కార్యక్రమాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని వెల్లడించారు. బలహీన వర్గాలకు అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందిస్తున్న ఆయుష్మాన్ భారత్ ద్వారా ప్రపంచంలోనే అతి పెద్ద ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ కలిగిన దేశంగా భారత్ నిలిచినందుకు గర్విస్తున్నామని పేర్కొన్నారు. 'పీఎం భారతీయ జన్ ఔషధి పరియోజన వంటి ఇతర పథకాలవల్ల ఔషధాలు, స్టెంట్లు, మోకాలి ఇంప్లాంట్లు తక్కువ ధరకే లభిస్తున్నాయి. అదే సమయంలో ఎక్కువ విద్యా సంస్థలు, సీట్లు అందుబాటులోకి రావడంతో అందరికీ వైద్య విద్య అందుతోంది. సంవత్సరాలుగా వైద్య వృత్తిలోకి రావాలనుకున్నవారు తమ సొంత ప్రాంతాలకు సమీపంలోని ప్రవేశాలను పొందుతున్నారు. మెరుగైన చికిత్స, సామాజిక భాగస్వామ్యంతో క్షయ రహిత భారత్‌వైపు దేశం తన ప్రయాణాన్ని వేగవంతం చేసింది. ఒకప్పుడు ప్రధాన ప్రజారోగ్య సవాళ్లుగా నిలిచిన కొన్ని వ్యాధులు క్రమంగా చరిత్రలో కలిసిపోతున్నాయి. ఆరోగ్యకర భారత్‌ను నిర్మించేందుకు ఇప్పటివరకు సాధించిన పురోగతిని మరింత ముందుకు తీసుకెళ్తాం' అని 'ఎక్స్'లో మోదీ పోస్టు చేశారు.

# ఎన్‌టీఏను రద్దు చేయాలి

## ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి

(హైదరాబాద్)



ఉన్నత విద్య ప్రవేశ పరీక్షల నిర్వహణ చూస్తున్న ఎన్‌టీఏను రద్దు చేయాలనీ, పార్లమెంట్‌కు జవాబుదారీగా ఉండే సంస్థ ద్వారా ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించిన వెబినార్‌లో 'జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల నిర్వహణ-కేంద్ర ప్రభుత్వ బాధ్యత' అనే అంశంపై లింబాద్రి మాట్లాడారు. 2024 లో, అంతకు ముందు విద్యార్థుల ప్రవేశ పరీక్షల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 101కి పైగా సూచనలు ఎన్‌ఏటీకి అందాయని గుర్తుచేశారు. 2026లో జరిగిన పరీక్షలకు ముందు ఎలాంటి జాగ్రత్త చర్యలూ తీసుకోలేదని ఎత్తిచూపారు. పరీక్షల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వాలకు బాధ్యత లేకుండా చేశారనీ, విద్యను వ్యాపారీకరణ చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. కోచింగ్ సెంటర్ల పేరుతో పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

కోచింగ్ సెంటర్ల నిర్వహకులకు పరీక్ష పేపర్లు ముందే ఎలా చేరుతున్నాయని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో కార్పొరేట్ సంస్థల వాళ్లు యథేచ్ఛగా లీకేజీలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. దీనికి తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధత లేని సంస్థల ద్వారా పరీక్షలు నిర్వహించవద్దని వేడుకున్నారు. పరీక్షల నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగులు కాకుండా, కాంట్రాక్టు ఉద్యోగులను ఉ పయోగిస్తుండాన్ని ఆక్షేపించారు. పరీక్షల నిర్వహణ ఎవ్వరికీ బాధ్యత లేకుండా పోయిందని వాపోయారు.

ఇప్పుడైనా రాధాకృష్ణన్ కమిటీ సూచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని, రూ. 2 వేల ఫీజు వసూలు చేస్తూ కనీసం సీసీటీవీలు లేని విద్యా సంస్థల్లో పరీక్షలు నిర్వహించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రశ్నపత్రాల రవాణాలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కంప్యూటర్ల ద్వారా పరీక్ష నిర్వహణ చర్యలు తీసుకోవాలనీ, పరీక్షలను పాత విధానం ద్వారా రెండు సార్లు నిర్వహించి విద్యార్థులపై ఒత్తిడి తగ్గించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా ఉన్నత విద్య అంటే ఇంజినీరింగ్, వైద్య విద్య కాకుండా, ఇతర రంగాలకు కూడా మళ్లించాలని విజ్ఞప్తి చేశారు.

మార్కుల పద్ధతిని విడనాడి శాస్త్రీయ పద్ధతిలో ఆలోచన చేసే దిశగా విద్యా విధానం మారాలని ఆకాంక్షించారు. 1,35,000 సీట్లకు 23 లక్షలకు పైగా విద్యార్థులు పాల్గొనే ప్రవేశ పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం తగదని హితవు పలికారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకోకుండా నిర్లక్ష్యం వహించిన అధికారులపైనా, సంస్థలపైనా, ఆయా కోచింగ్ సెంటర్ల నిర్వహకులపైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యావిధానాన్ని మెరుగుపర్చేందుకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పరీక్ష?ల నిర్వహణపైనా, ఉన్నత విద్యపైనా పలువురు అడిగిన ప్రశ్నలకు సావధానంగా సమాధానాలు చెప్పారు. కార్యక్రమంలో వేదిక నాయకులు కె. ఉమామహేశ్వరరావు, రమేష్ బాబు, డీఏఎస్‌వీ.ప్రసాద్, డీజీ నరసింహారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఓట్లు తొలగించడానికి బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంది..

## బూత్ లెవెల్ పోలింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి..

## అవినీతి నిరూపిస్తే రాజీనామా చేస్తా : మంత్రి అడ్లూరి




కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా నుండి ఓట్లు తొలగించి అధికారంలోకి రావడానికి కుట్ర చేస్తుందని ఈ కుట్రను భగ్నం చేయాల్సిన బాధ్యత బూత్ లెవల్ పోలింగ్ ఏజెంట్లపై ఉందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) పై ధర్మపురి నియోజకవర్గ బూతు లెవెల్ పోలింగ్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమం సోమవారం ధర్మపురి లోని ఎస్ హెచ్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడుతుందని అన్నారు. ఇందులో భాగంగా ఇటీవల వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో పెద్ద సంఖ్య లో ఓటర్లను తొలగించడమే ఎందుకు ఉదాహరణ అని మంత్రి అన్నారు. బీజేపీ చేపట్టిన ఓట్ల తొలగింపు కుట్రను అడ్డుకోవడానికి రాహుల్ గాంధీ గారి ఆధ్వర్యంలో బూత్ స్థాయిలో పోలింగ్ ఏజెంట్లకు శిక్షణ ఇచ్చి ఓట్లు కాపాడాలని ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు.

ఇందులో భాగంగా ధర్మపురి నియోజకవర్గంలో బూత్ లెవెల్ పోలింగ్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలోని 269 పోలింగ్ బూతుల పరిధిలో 2.37లక్షల ఓటర్లు ఉన్నట్లు మంత్రి వివరించారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలతో పాటు 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలంటే బూత్ లెవెల్ పోలింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి ప్రతి ఓటు నమోదు అయ్యే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ఈనెల ఓటర్ల వద్దకు వచ్చే బూత్ లెవెల్ పోలింగ్ అధికారులకు అన్ని రకాల సమాచారం అందజేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. ఈనెల 26వ తేదీ నుండి వచ్చేనెల 25వ తేదీ వరకు ప్రతి ఇంటికి బూతు లెవెల్ పోలింగ్ ఆఫీసర్ వస్తారని ఓటర్ కు సంబంధించిన అన్ని రకాల పత్రాలను అందజేయాల్సిన బాధ్యతను బూత్ లెవెల్ పోలింగ్ ఏజెంట్లు తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్, మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి తో పాటు ధర్మపురి నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వివిధ గ్రామాల సర్పంచులు మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరులు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# పండుగ వాతావరణంలో సాయిబాబు చౌదరి జన్మదిన వేడుకలు

ఎమ్. లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి, (కూకట్ పల్లి)



కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక సేవకులు మందలపు సాయిబాబు చౌదరి 51వ జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు, అనుచరులు, మిత్రులు స్థానిక ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు, గజమాలలతో సన్మానించారు. బాణాసంచా కాల్చి, నినాదాలతో జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందలపు సాయిబాబు చౌదరి గత 25 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. కరోనా కాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ, వరదలు మరియు ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పేదలకు వైద్య సహాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ స్వయంగా మందలపు సాయిబాబు చౌదరి కి బొకే అందజేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, మందలపు సాయిబాబు చౌదరి ప్రజల కోసం నిరంతరం సేవ చేస్తున్న నాయకుడు. రాబోయే రోజుల్లో మరింత ఉ న్నత స్థాయికి ఎదిగి, ఇంకా ఎక్కువ సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మరింత చేరువ కావాలని కోరుకుంటున్నాను. సమాజానికి ఆయన చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమైనవి"లిలి అని పేర్కొన్నారు. అలాగే ఆయనకు ఆశీర్వాదాలు అందజేస్తూ, ఆయురారోగ్యాలతో నిండి ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం అభిమానులు, మిత్రులు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ సంఘాల నాయకులు మందలపు సాయిబాబు చౌదరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.

# ఈ నెల 18న తెలంగాణ కేబినెట్ భేటీ

(హైదరాబాద్)

ఈ నెల 18న తెలంగాణ కేబినెట్ భేటీ కాబోతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు మంత్రి మండలి సమావేశం జరగనుంది. మెట్రో టేకోవర్‌పై సందిగ్ధత ఏర్పడడంతో నెక్స్ట్ ఏం చేయాలన్న అంశంతో పాటు రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలపై ప్రభుత్వం మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకోనుంది. వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టులతో పాటు పలు కీలక అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. త్వరలో జీహెచ్‌ఎంసీ ఎన్నికలు జరగాల్సి ఉన్నందునా ఈ అంశంపై కూడా మంత్రి వర్గంలో చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే గురువారం జరగబోయే రాష్ట్ర కేబినెట్ సమావేశం ఎలక్ట్రానిక్ విధానంలో జరగనుంది. రాష్ట్రంలో ఇకపై ఈ-కేబినెట్ మీటింగ్స్ నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో అధికారులు ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయనున్నారు. పరిపాలనలో పేపర్ లెస్ విధానం తీసుకురావాలని సీఎం అధికారులకు సూచించారు.

# సాంస్కృతిక కీర్తి కిరీటం: 75 వసంతాల సాలార్ జంగ్ మ్యూజియం ప్రస్థానం..

భారతదేశ సాంస్కృతిక వైభవానికి, చారిత్రక వారసత్వానికి అద్దం పడుతూ హైదరాబాద్ మహానగర గుండెకాయ లాంటి మూసీ నది తీరాన కొలువు దీరిన అపురూప కళాఖండాల నిలయం 'సాలార్ జంగ్ మ్యూజియం' నేడు తన డెబ్బై ఐదేళ్ల వసంతాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని ప్లాటినం జూబ్లీ ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకుంటోంది. ఒక వ్యక్తి అసాధారణ అభిరుచి, అంకితభావం నుండి పురుడు పోసుకుని, ఒక సామ్రాజ్యపు సాంస్కృతిక వైభవాన్ని తనలో నింపుకున్న ఈ మహోన్నత సంస్థ, 1951 జూన్ 16వ తేదీన ప్రజా బాహుళ్యానికి అంకితమైంది. అప్పటి నుండి నేటి వరకు గడిచిన ముప్పావు శతాబ్ద కాలంలో ఈ మ్యూజియం ప్రపంచ పర్యాటక పటంలో భారతదేశ కీర్తి కిరీటంగా నిలిచింది. ఈ చారిత్రక మైలురాయిని పురస్కరించుకుని జూన్ 14 నుండి జూన్ 21 వరకు వారం రోజుల పాటు ప్రత్యేక ప్రదర్శనలు, సాంస్కృతిక సంబరాలు, విద్యా విషయక సదస్సులు మరియు ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలతో ఉత్సవాలు అంబరాన్నంటు తున్నాయి. నిజానికి 1949లో సాలార్ జంగ్-III అకస్మాత్తుగా మరణించినప్పుడు ఆయనకు వారసులు లేకపోవడంతో, ఈ అమూల్యమైన సంపదను ఏం చేయాలనే ప్రశ్న తలెత్తింది. ఆ సమయంలో భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మార్గదర్శకత్వంలో, ఈ అపురూప నిధిని ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. దీనికోసం ప్రత్యేకంగా సాలార్ జంగ్ మ్యూజియం కమిటీ ఏర్పాటైంది. తొలుత చార్మినార్ సమీపంలోని వారి పూర్వీకుల నివాసమైన 'దివాన్ దేవిడీ' ప్యాలెస్‌లోనే 1951లో ఈ ప్రదర్శనశాలను ప్రారంభించారు. కాలక్రమేణా సందర్శకుల సంఖ్య పెరగడం, భద్రతా కారణాల దృష్ట్యా 1968లో దీనిని ప్రస్తుతం మనం చూస్తున్న మూసీ నది తీరంలోని విశాలమైన సొంత భవన సముదాయంలోకి మార్చారు. 1961లో భారత పార్లమెంటు ప్రత్యేక చట్టం ద్వారా దీనిని 'జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థ'గా (×అర్‌ఫ్‌ఙఅశీఅ శీట చీఞ్‌అశీఋఙ్రీ ×ఎజూాశీఞ్తీఋఅవీవ) గుర్తించి, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ పరిధిలోకి తీసుకువచ్చింది. భారతదేశంలో కోల్‌కతాలోని ఇండియన్ మ్యూజియం, న్యూఢిల్లీలోని నేషనల్ మ్యూజియం సరసన నిలిచే మూడవ అత్యున్నత జాతీయ మ్యూజియం ఇదే కావడం గమనార్హం.

సాలార్ జంగ్ మ్యూజియం పేరు వినగానే ప్రపంచవ్యాప్త పర్యాటకులకు ముందుగా గుర్తొచ్చేది 'వీల్డ్ రెబెక్కా' (ది వీల్డ్ రెబెక్కా) అనే అద్భుత పాలరాతి శిల్పం. ఇటాలియన్ శిల్పి జియోవన్నీ బెంజోని 19వ శతాబ్దంలో చెక్కిన ఈ శిల్పంలో, ఒక స్త్రీ ముఖంపై ఉన్న పారదర్శకమైన ముసుగును సైతం పాలరాయిలోనే అత్యంత సహజంగా ఆవిష్కరించిన తీరు మానవ మేధస్సుకు పరాకాష్టగా నిలుస్తుంది. అలాగే, ఇక్కడి మరో ఆకర్షణ 'డబుల్ స్టాచ్యూ' (ద్విముఖ శిల్పం). దీనిని వెనుక నుండి చూస్తే ప్రార్థన చేసుకుంటున్న స్త్రీ రూపం, ముందు నుండి చూస్తే అహంకారంతో కూడిన పురుషుడి (మెఫిస్టోఫిలిస్) రూపం కనిపిస్తుంది. ఒకే చెక్క ముక్కపై రెండు పరస్పర విరుద్ధమైన భావాలను చెక్కిన ఈ శిల్పం శిల్పకళా రంగంలోనే ఒక అద్భుతం. వీటికి తోడు, ప్రతి గంటకు ఒక చిన్న బొమ్మ బయటకు వచ్చి గంట కొట్టే 19వ శతాబ్దపు ఇంగ్లాండ్ 'సంగీత గడియారం'



(మ్యూజికల్ క్లాక్) ను చూడటానికి సందర్శకులు గంటల తరబడి నిరీక్షిస్తుంటారు. వీటితో పాటు మొఘల్ చక్రవర్తులు షాజహాన్, జహంగీర్ ఉపయోగించిన కత్తులు, నూర్జహాన్ దుస్తులు, జపాన్ దేశానికి చెందిన ఐవరీ (ఏనుగు దంతాల) శిల్పాలు, చైనా దేశపు అరుదైన పోర్సిలిన్ పాత్రలు ఇక్కడి గ్యాలరీలలో కొలువై ఉన్నాయి.

ప్రస్తుత ప్లాటినం జూబ్లీ మహోత్సవాల నేపథ్యంలో మ్యూజియం యాజమాన్యం కేవలం గత వైభవాన్ని చాటడానికే పరిమితం కాకుండా, రాబోయే ఏడాది పొడవునా సరికొత్త డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టింది. ప్రస్తుత తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా నేతృత్వంలోని పాలక మండలి, మ్యూజియం ఆధునికీకరణపై ప్రత్యేక దృష్టి సారించింది. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంప్రదాయ ప్రదర్శనలను డిజిటలైజ్ చేయడం, వర్చువల్ రియాలిటీ (ఎ=) ద్వారా అంతర్జాతీయ పర్యాటకులు సైతం ఇంట్లోనే కూర్చుని మ్యూజియంను సందర్శించేలా సాంకేతికతను అభివృద్ధి చేయడం వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ప్రస్తుతం రూపుదిద్దు కుంటున్నాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఆర్థిక, సాంకేతిక సహకారంతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కన్జర్వేషన్ లాబొరేటరీలను (కళాఖండాల సంరక్షణ ప్రయోగశాలలు) ఇక్కడ మరింత బలోపేతం చేస్తున్నారు. ఉత్సవాల ప్రారంభ సూచికగా ఏర్పాటు చేసిన ప్రముఖ సాంప్రదాయ చిత్రకారుడు రుమాలె చెన్నబసవయ్య గీసిన 80కి పైగా చిత్రాల ప్రత్యేక ప్రదర్శన కళాభిమానులను విశేషంగా అలరిస్తోంది.

ఈ 21వ శతాబ్దపు ప్రపంచీకరణ వేగంలో, యాంత్రిక జీవన విధానంలో మానవుడు తన మూలాలను, సంస్కృతిని మరచిపోతున్న తరుణంలో సాలార్ జంగ్ మ్యూజియం వంటి సంస్థల ఆవశ్యకత మునుపటికంటే ఎంతైనా పెరిగింది. ఇది కేవలం పాత వస్తువులను దాచి ఉంచే ఒక నిస్తేజమైన గిడ్డంగి కాదు; ఇది గతకాలపు వైభవానికి, వర్తమాన జ్ఞానానికి మరియు భవిష్యత్ తరాల ఆలోచనలకు వంతెనలా నిలిచే ఒక జీవన పాఠశాల. గడిచిన 75 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో కోట్ల మంది పర్యాటకులకు, వేలాది మంది పరిశోధకులకు జ్ఞాన భిక్ష పెట్టిన ఈ కళా సామ్రాజ్యం, ఒకే ఒక్క వ్యక్తి యొక్క ఉదాత్తమైన ఆశయం సమాజానికి ఎంతటి మహోపకారాన్ని చేయగలదో నిరూపించింది. ప్లాటినం జూబ్లీ వేడుకలు జరుపుకుంటున్న ఈ శుభసందర్భంలో, భారతదేశ సంస్కృతీ సంప్రదాయాల శాశ్వత చిరునామాగా, విశ్వమానవ నాగరికతల సంగమ క్షేత్రంగా సాలార్ జంగ్ మ్యూజియం రాబోయే వందలాది తరాలకు నిరంతర స్ఫూర్తినిస్తూ అజేయంగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494

# అద్వైత సామ్రాజ్య వైరాగ్య శిఖరం: జగద్గురు వృద్ధ నృసింహ భారతీ మహాస్వామి

## జ్యేష్ఠ శుద్ధ ద్వితీయ మహా స్వామి ఆరాధన మహోత్సవ సందర్భంగా...

(రామ కిష్టయ్య సంగన భట్ల, ధర్మపురి)

శృంగేరి శారదా పీఠ వైభవాన్ని, అద్వైత వేదాంత సాంప్రదాయాన్ని పద్నాలుగో శతాబ్దపు ప్రసిద్ధ ఆచార్యులు శ్రీ విద్యారణ్య మహాస్వామి ఏ విధంగా దిగ్దిగంతాలకు వ్యాప్తి చేశారో, అదే రీతిలో పంతొమ్మిదో శతాబ్దపు సంధియుగంలో సనాతన ధర్మానికి సజీవ దిక్సూచిగా నిలిచిన మహనీయులు ముప్పై రెండవ జగద్గురు శ్రీ శ్రీ శ్రీ వృద్ధ నృసింహ భారతీ మహాస్వామి. భారతీయ ఆధ్యాత్మిక నభోమండలంలో తపస్సుకు పరాకాష్ఠగా, వైరాగ్యానికి నిలువెత్తు రూపంగా వెలిగిన ఈ ఆచార్యుల జీవితం కేవలం ఒక వ్యక్తి చరిత్ర కాదు; అది విచ్ఛిన్నమౌతున్న సామాజిక కాలంలో ధర్మాన్ని నిలబెట్టిన ఒక మహాశక్తి ప్రస్థానం. జ్యేష్ఠ శుక్ల ద్వితీయ నాడు వైభవంగా నిర్వహించే వారి ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకుని, ఆ కాలపు రాజకీయ పరిణామాలు, వారి అద్భుత యోగసాధన, శాస్త్ర పాండిత్యం మరియు వారు సమాజంపై చూపిన చెరగని ముద్రను పూర్వాపరాలతో సహా సమగ్రంగా విశ్లేషించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఆయన పీఠాన్ని అధిరోహించిన సమయం భారతదేశ చరిత్రలో అత్యంత క్లిష్టమైనది. క్రీస్తుశకం 1817 నుండి 1879 వరకు దాదాపు అరవై రెండు సంవత్సరాల పాటు సుదీర్ఘంగా సాగిన వారి పీఠారోహణ కాలం, దక్షిణ భారతదేశంలో ఈస్టిండియా కంపెనీ పరిపాలన స్థిరపడుతూ, మైసూర్ సంస్థానంలో పాలకుల అధికారాలు క్రమంగా క్షీణిస్తున్న కాలం. బ్రిటిష్ కమిషనర్ సర్ మార్క్ కబ్బన్ వంటి పాలకుల ప్రభావం పెరుగుతున్న తరుణంలో, లౌకిక శక్తుల ఒత్తిళ్లకు లొంగకుండా పీఠం యొక్క స్వతంత్రతను, వైదిక వైభవాన్ని కాపాడటం సామాన్యమైన విషయం కాదు. ఇటువంటి సంక్లిష్ట పరిస్థితులలో వృద్ధ నృసింహ భారతీ స్వామివారు శృంగేరి సంప్రదాయాన్ని రక్షించడమే కాకుండా, పీఠ పరిధిని దాటి సామాన్య ప్రజానీకానికి సనాతన ధర్మం పట్ల అచంచలమైన విశ్వాసాన్ని కలిగించారు. బాల్యం నుంచే వారిలో ప్రస్ఫుటమైన నృసింహభక్తి వారి సమస్త సాధనలకు మూలస్తంభంగా నిలిచింది. లోకంలో అనేకమంది ఉపాసకులు ఉన్నప్పటికీ, నిరంతర ఆత్మసంధానంతో పాటు లక్ష్మీనృసింహుని పరమదైవంగా భావించి శ్వాసలా ఉపాసించిన ఘనత వారిది. అందుకే వారిని నృసింహోపాసకులలో అగ్రగణ్యునిగా కీర్తిస్తారు. "ప్రహ్లాదవరదో దేవో యో నృసింహః పరో హరిః, నృసింహోపాసకమ్ నిత్యం తం నృసింహగురుం భజే" అనే ప్రసిద్ధ శ్లోకం కేవలం స్తుతి కాదు; హిరణ్యకశిపుని సంహరించి ప్రహ్లాదుని కాపాడిన ఆ ఉగ్రనృసింహుడే, ఇక్కడ తనను సంసార సాగరం నుండి తరింపజేయడానికి గురురూపంలో అవతరించాడనే పరమ సత్యాన్ని ఆవిష్కరించే దివ్య దర్శనం.

యోగశాస్త్రంలో ప్రస్తావించే అత్యున్నత సిద్ధులను, ఇంద్రియ నిగ్రహాన్ని వారు తమ నిత్యజీవితంలో ఆచరించి చూపిన తీరు అద్భుతమైనది. సాధారణంగా మానవుడిని శాసించే ఆకలి, నిద్ర అనే శారీరక ధర్మాలను వారు పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. యాభై సంవత్సరాల వయస్సు దాటిన తర్వాత, వారు లౌకికమైన ఆహార పదార్థాలన్నింటినీ పూర్తిగా త్యజించారు. కేవలం ఉడికించిన కాకరకాయ ముక్కలను మాత్రమే మితంగా స్వీకరిస్తూ, దశాబ్దాల కాలం పాటు శరీరాన్ని నిలబెట్టడం ప్రకృతి నియమాలను సైతం ఆశ్చర్యపరిచే యోగమహిమ. ఇది కేవలం ఒక శారీరక నియమమో లేదా పథ్యమో కాదు; జిహ్వేంద్రియాన్ని జయించడం ద్వారా మనస్సును సంపూర్ణంగా బ్రహ్మజ్ఞానంలో లీనం చేసే వైరాగ్య శిఖరం. దినచర్యలో అత్యధిక భాగాన్ని ఆత్మధ్యానానికి, శ్రీచక్ర పూజకు, వేదశాస్త్ర విచారణకే కేటాయించేవారు. భౌతిక సౌకర్యాల పట్ల గానీ, శారీరక శ్రమ పట్ల గానీ వారికి ఏనాడూ స్పృహ ఉండేది కాదు. పురాణాలలో మనం చదువుకునే వశిష్ట, విశ్వామిత్ర, వ్యాస మహర్షులు కలియుగంలో మానవ రూపంలో తిరుగాడితే ఎలా ఉంటుందో, దానికి సజీవ సాక్ష్యంగా వారు నిలిచారు.

వారి ఆధ్యాత్మిక శక్తి లౌకికవాదులైన విదేశీ పాలకుల అహంకారాన్ని సైతం అణచివేసి, వారిలో భక్తిభావాన్ని అంకురింపజేసింది. క్రీస్తుశకం 1858లో బెంగుళూరులో జరిగిన ఒక చారిత్రాత్మక సంఘటన దీనికి ప్రబల నిదర్శనం. మైసూర్ ప్రాంతానికి బ్రిటిష్ కమిషనర్‌గా వ్యవహరించిన లెవిన్ బౌరింగ్ అనే ఉన్నతాధికారికి స్వామివారి అద్భుత జీవనశైలి గురించి, వారి నిరాహార దీక్ష గురించి అనేక వార్తలు చేరాయి. హేతువాద దృక్పథం కలిగిన బౌరింగ్, ఇవన్నీ కేవలం భారతీయులు సృష్టించుకున్న కల్పిత కథలని, అతిశయోక్తులని భావించి, నిజానిజాలను స్వయంగా పరీక్షించాలనుకున్నాడు. అందుకోసం ఎవరికీ ముందస్తు సమాచారం ఇవ్వకుండా, ఎటువంటి భద్రతా సిబ్బంది లేకుండా తెల్లవారుజామున మూడో జామున స్వామివారి తాత్కాలిక శిబిరానికి చేరుకున్నాడు. ఎవరూ గమనించని సమయంలో పూజా మందిరం యొక్క యవనికను (తెరను) కొద్దిగా పక్కకు తొలగించి లోపలికి వీక్షించాడు. అక్కడ అతనికి కనిపించిన దృశ్యం అతని హృదయాన్ని స్తంభింపజేసింది. బాహ్య ప్రపంచంతో సంబంధం తెగిపోయి, చుట్టూ జరుగుతున్న ఏ విషయాన్నీ గమనించని పరమ శాంత స్థితిలో, తల వంచుకుని శ్రీ చంద్రమౌళీశ్వరునికి అపారమైన తన్మయత్వంతో పుష్పార్చన చేస్తున్న స్వామివారి దివ్యమూర్తి అతనికి దర్శనమిచ్చింది. మానవ లెక్కర్లు, తర్కాలకు అందని ఆ సమాధి స్థితిని, అద్భుతమైన ఏకాగ్రతను కళ్లారా చూసిన లెవిన్ బౌరింగ్ హృదయం భక్తితో నిండిపోయింది. ఆ క్షణం నుండి ఆయన స్వామివారికి పరమ భక్తుడిగా మారిపోయాడు. ఆ తర్వాత కాలంలో ఆయన శృంగేరి పీఠానికి రాసిన అధికారిక లేఖలు,



స్వామివారి పాద పద్మాలకు సమర్పించిన వినతిపత్రాలు ఆంగ్లేయుల మనస్సులలో సైతం స్వామివారు సంపాదించుకున్న అపారమైన గౌరవానికి చారిత్రక సాక్ష్యాలుగా నేటికీ పీఠం యొక్క రికార్డులలో భద్రంగా ఉన్నాయి.

మహాస్వామివారు కేవలం కనులు మూసుకుని తపస్సు చేసుకునే ఏకాంత యోగి మాత్రమే కాదు; అద్వైత వేదాంత సామ్రాజ్యాన్ని ఏలిన పరమ విద్వాంసులు. వేదాలు, ఉపనిషత్తులు, వ్యాస విరచిత బ్రహ్మసూత్రాలు, భగవద్గీత వంటి ప్రస్థానత్రయంతో పాటు సమస్త స్మృతి గ్రంథాలు, శైవ, వైష్ణవ, శాక్త ఆగమాలలో వారికి ఉన్న పాండిత్యం అగాధమైనది. ఎంతటి క్లిష్టమైన వేదాంత విషయాన్నైనా సామాన్య మానవునికి సైతం సులభంగా అర్థమయ్యేలా, హృదయానికి హత్తుకునేలా సరళమైన శైలిలో బోధించడంలో వారు దిట్ట. వారు సంస్కృతంలో రచించిన "శ్రీ గురుపాదుకాస్తోత్రం" నేటికీ భారతదేశమంతటా ప్రసిద్ధి చెందింది. గురుదేవుని పాదుకల ఆశ్రయం వల్ల లభించే ఇహపర సుఖాలను, అజ్ఞానాంధకారాన్ని పటాపంచలు చేసే గురుకృపను అద్భుతమైన ఛందస్సులో, లాలిత్యంతో వారు ఈ స్తోత్రంలో నిలిపారు. అదేవిధంగా, అంతగా బాహ్య ప్రపంచానికి తెలియని వారి "గురుస్తుతి" అనే లఘు గ్రంథంలో గురు-శిష్య సంబంధం యొక్క పరమార్థాన్ని అత్యున్నత వేదాంత కోణంలో ఆవిష్కరించారు. మోక్షం అనేది కేవలం బాహ్యంగా ఆచరించే కర్మల వల్లనో, శారీరక శ్రమ వల్లనో సిద్ధించేది కాదని, కేవలం గురు ముఖతః లభించే ఆత్మజ్ఞానం ద్వారా, అజ్ఞాన నివృత్తి ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని వారు బల్లగుద్ది చెప్పారు. వారి బోధనలన్నింటిలోనూ 'వైరాగ్యం' అనేది అంతస్సూత్రంగా ప్రవహిస్తుంది. భార్యాపుత్రాది సంసార బంధాలు, ఈ భౌతిక శరీరం అంతా నశ్వరమని, కాలప్రవాహంలో కరిగిపోయే నీటి బుడగ లాంటివని, శాశ్వతమైనది కేవలం అంతర్గతంగా ఉండే ఆత్మ చైతన్యం మాత్రమేనని వారు ప్రబోధించారు. లౌకిక సంపదలు, రాజకీయ అధికారాలు, సమాజంలో వచ్చే కీర్తి ప్రతిష్ఠలు క్షణభంగురాలని, నిరతిశయానందం కేవలం బ్రహ్మజ్ఞానానుభూతిలోనే సాధ్యమని వారి జీవితమే ఒక నిదర్శనంగా నిలిచింది.

వారి సుదీర్ఘ పరిపాలనా కాలంలో శృంగేరి శారదా పీఠం కేవలం ఒక ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా, విద్యా వైదిక రంగాలకు అక్షయపాత్రగా మారింది. మారుతున్న కాలానికి అనుగుణంగా వేదపాఠశాలలను పునరుద్ధరించి, దేశం నలుమూలల నుండి వచ్చే పండితులను ఆదరించి, వారికి వార్షిక సన్మానాలు, అగ్రహారాల ఏర్పాటు ద్వారా వైదిక విద్య అంతరించిపోకుండా రక్షించారు. ధర్మప్రచార యాత్రల ద్వారా దక్షిణ భారతదేశంలోని ప్రతి గ్రామాన్ని, నగరాల్ని స్పృశించి, ప్రజలలో ధార్మిక చైతన్యాన్ని రగిలించారు. వారి దర్శన భాగ్యం కోసం మైసూరు మహారాజులు, జమీందారులు, బ్రిటిష్ ప్రతినిధులు మొదలుకొని నిరుపేద కూలీల వరకు అందరూ శృంగేరి నదీ తీరానికి తరలివచ్చేవారు. వారి దృష్టిలో లౌకిక హోదాలు శూన్యం; కేవలం భక్తి, ఆత్మశుద్ధి మాత్రమే ప్రాధాన్యత అంశాలు.

ప్రస్తుత ఇరవై ఒకటో శతాబ్దపు యాంత్రిక జీవనంలో, భౌతిక సుఖాల కోసం, క్షణికమైన ఆనందాల కోసం నిరంతరం పరిగెడుతూ, మానసిక ప్రశాంతతను కోల్పోతున్న ఆధునిక మానవాళికి జగద్గురు వృద్ధ నృసింహ భారతీ మహాస్వామివారి జీవితం ఒక పరమౌషధం. సమాజంలో పెరుగుతున్న మితిమీరిన వినియోగ సంస్కృతికి, స్పర్ధలకు, ఆందోళనలకు చెక్ పెట్టాలంటే వారి జీవితంలో కనిపించే సంతోషం, నిరాడంబరత, ఆత్మతృప్తి ఎంత అవసరమో అర్థమవుతుంది. బాహ్య ప్రపంచాన్ని జయించడం కాదు, అంతఃప్రపంచాన్ని, ఇంద్రియాలను జయించడమే నిజమైన విజయమనే పరమ సత్యాన్ని వారి జీవన విధానం నిరూపించింది. శృంగేరి జగద్గురువుల పరంపరలో ఎందరో తపస్సంపన్నులు, సిద్ధపురుషులు ఉన్నప్పటికీ, తీవ్రమైన తపస్సు, అచంచలమైన నృసింహభక్తి, అద్వితీయ శాస్త్ర పాండిత్యం, పారమార్థిక గురుభక్తిల సమాహారంగా నిలిచిన వృద్ధ నృసింహ భారతీ స్వామివారి స్థానం అద్వితీయం. కాబట్టి, వారి ఆరాధన దినం కేవలం ఒక తిథిగానో, ఉత్సవంగానో ముగించవలసినది కాదు; సనాతన ధర్మం అందించిన త్యాగ నిరతిని, వేదాంత సారాన్ని మన నిత్యజీవితంలోకి అనువర్తింపజేసుకునే పవిత్ర సంకల్ప సమయం. కాలచక్రం ఎన్ని వందల ఏళ్లు తిరిగినా, సమాజంలో ఎన్ని మార్పులు వచ్చినా, వారు వెలిగించిన ఆధ్యాత్మిక జ్యోతి, చూపిన వైరాగ్య మార్గం ప్రతి అన్వేషకునికి సన్మార్గం వైపు నడిపించే దివ్య దీపమై సనాతన భారతీయ సంస్కృతిలో చిరస్థాయిగా వెలుగుతూనే ఉంటుంది.

# ఘనంగా సామాజిక సేవ కర్త హకీమ్ పుట్టిన రోజు వేడుకలు..





యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని సోమవారం రోజున సామాజిక సేవకర్త ఎంఏ హకీమ్ జన్మదినము పోతంగల్ మండలం లోని ఆయా గ్రామాలలో మరియు మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించుకొని కేక్ కట్ చేసి జన్మదినాన్ని ఘనంగా జరిపారు ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కుటుంబం అయినా గ్రామం హంగర్గ ఫారం,షబ్బీర్ కూతురు వివాహానికి వారి పరిస్థితి బాగు లేనందున వారికి 5000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా ఆ యొక్క కుటుంబస్తులు ఎం ఏ హకీం గారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా పాత పోతంగల్ గ్రామంలో గాండ్ల శంకర్ ,కంటి ఆపరేషన్ చేయించుకున్నడు ఆ కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం అందజేశారు తర్వాత ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో కార్యాలయంలో శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి పాత్రికేయ మిత్రు లు ఎమ్ఏ హకీమ్ గారికి శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ముఖ్య నాయకులు జుబేర్ ఖాన్ , పోతంగల్ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ ,కోటగిరి బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్ల రవి ,హంగర్గ ఫారం పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు , పాత పోతంగల్ గ్రామంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు, ప్రెస్ క్లబ్ నందు పాత్రికేయ మిత్రులను తదితరులు పాల్గొన్నారు.


# ఈనెల 26 నుంచి తిరుమలలో శ్రీవారి జ్యేష్టాభిషేకం

(తిరుమల)


తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు సాలకట్ల జ్యేష్టాభిషేకం వైభవంగా నిర్వహించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. ఈ ఉత్సవాల సందర్భంగా జూన్ 28న నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవ సేవలను రద్దు చేసినట్లు తెలిపారు.

ప్రతి ఏడాది జ్యేష్ఠ మాసంలో జ్యేష్ఠ నక్షత్రానికి ముగిసే విధంగా మూడు రోజుల పాటు శ్రీవారికి జ్యేష్టాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అధికారులు పేర్కొన్నారు. సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపంలో ఈ ఉత్సవాలు జరుగుతాయని, దీనిని 'అభిద్యేయక అభిషేకం' అని కూడా పిలుస్తారని తెలిపారు.

తరతరాలుగా అభిషేకాలు నిర్వహించడం వల్ల శ్రీవారి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా వాటిని పరిరక్షించేందుకు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు శ్రీ మలయప్పస్వామివారి బంగారు కవచాన్ని తొలగించి,



హోమాలు, అభిషేకాలు, పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహించిన అనంతరం వజ్ర కవచాన్ని అలంకరిస్తారు. రెండవ రోజు స్వామివారికి ముత్యాల కవచాన్ని అలంకరిస్తారు. మూడవ రోజు తిరుమంజనం అనంతరం బంగారు కవచాన్ని తిరిగి సమర్పిస్తారు. జ్యేష్టాభిషేకం సందర్భంగా సమర్పించే బంగారు కవచాన్ని మళ్లీ వచ్చే ఏడాది జ్యేష్టాభిషేకం సమయంలోనే తొలగిస్తారని, అప్పటి వరకు సంవత్సరం పొడవునా శ్రీవారు బంగారు కవచంతోనే వివిధ ఉత్సవాల్లో పాల్గొంటారని టీటీడీ అధికారులు వెల్లడించారు.




# బొందుకూరి శ్రీనివాస్‌కి సన్మానం

ప్రత్యక్ష సాక్షి జగిత్యాల టౌన్

ది ఆఖిల భారత విశ్వకర్మ మహాసభ ఉమ్మడి జిల్లాల కన్వీనర్(కరీంనగర్-జగిత్యాల-సిరిసిల్ల-పెద్దపల్లి) నియమితు లైన బొందుకూరి శ్రీనివాస్ ని సోమవారం భారత్ సురక్ష సమితి నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ సి ఎస్ రాజు, చిట్లా గంగాధర్, కౌన్సిలర్ అరవ లక్ష్మి, వేముల దెవరజం, పురుషోత్తం, వీరన్న తదితరులు సన్మానించారు.

3లో

## వాటర్ యాపిల్స్‌ను అంత తేలిగ్గా తీసుకోకండి..



# ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ఏ ఆహారాలను తినాలి..?

## వేటిని తినకూడదు..?

మనం రోజూ ఉదయం వివిధ రకాల బ్రేక్‌ఫాస్ట్‌లను తింటుంటాం. కొందరు ఇడ్లీలను తింటే, ఇంకొందరు దోశ, ఇంకా కొందరు పూరీ, చపాతీ, ఉప్మా వంటి అల్పాహారాలను తింటుంటారు. ఇక ఉదయం అన్నం తినే వారు కూడా చాలా మందే ఉన్నారు. అయితే పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం ఉదయం మనం తీసుకునే ఆహారంలో అన్ని రకాల పోషకాలు ఉండేలా చూసుకోవాలి. దీంతో మనకు ఆ రోజుకు కావల్సిన పోషకాలు ఉదయం ఆహారం నుంచి లభించడమే కాదు, శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. దీంతో రోజంతటికీ కావల్సిన శక్తి లభిస్తుంది. నీరసం, అలసట రాకుండా ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. ఉత్తేజంగా పనిచేస్తారు. ఈ క్రమంలోనే ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో ఎలాంటి ఆహారాలను తీసుకోవాలి, వేటిని తీసుకోకూడదు.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

ఫైబర్, ప్రోటీన్లు ఉండేలా..: ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో సంక్లిష్టమైన కార్బొహైడ్రేట్లు ఉండే ఆహారాలను తింటే మంచిది. బ్రౌన్ బ్రెడ్, ఓట్స్, రాగులు, జొన్నలు వంటి చిరు ధాన్యాలతో చేసిన టిఫిన్లు, పోహా, పప్పు దినుసులతో తయారు చేసే ఇడ్లీ లేదా దోశ వంటివి, కినోవా వంటి ఆహారాలను తింటే మంచిది. ఇవి శరీరానికి శక్తిని, పోషణను అందిస్తాయి. శరీరం రోజంతా యాక్టివ్‌గా ఉండేలా చూస్తాయి. అలాగే ఉదయం అల్పాహారంలో ప్రోటీన్లు ఉండేలా కూడా చూసుకోవాలి. కోడిగుడ్లు, పనీర్, మొలకలు, పప్పు దినుసులు, పెరుగు, బాదం, పిస్తా, జీడిపప్పు, చియా సీడ్స్, అవిసె గింజలు, పల్లీలు వంటివి తింటే ప్రోటీన్లు లభిస్తాయి. ఇవి కండరాలను నిర్మించడమే కాదు, శరీరానికి కావల్సిన శక్తిని అందిస్తాయి. రోజంతా చురుగ్గా ఉండేలా చేస్తాయి. నీరసం, అలసట రానివ్వవు.

ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ముఖ్యమే..: అవకాడో, నట్స్, సీడ్స్, నెయ్యి, ఆరోగ్యవంతమైన నూనెలను కూడా ఉదయం తీసుకుంటే మంచిది. అలాగే అరటి పండ్లు, యాపిల్స్, బెర్రీలు, బొప్పాయి, పుచ్చకాయ వంటి పండ్లను మీరు తినే టిఫిన్‌లో చేర్చుకుని తింటే మంచిది. దీంతో పోషకాలను అమితంగా పొందవచ్చు. అలాగే క్యాల్షియం లభించేందుకు గాను ఉదయం పాలను తీసుకోవచ్చు. జంతు సంబంధ పాలు అంటే అలర్జీ ఉన్నవారు సోయా పాలు, బాదం పాలను తాగవచ్చు. ఇక బ్రేక్ ఫాస్ట్‌లో తీసుకోకూడని ఆహారాలు కూడా ఉన్నాయి. అవేమిటో ఇప్పుడు చూద్దాం. చక్కెర అధికంగా ఉండే ఆహారాలు, పేస్ట్రీలు, బేకరీ ఐటమ్స్, తీపి అధికంగా ఉండే పాన్ కేక్స్, వాఫెల్స్ వంటివి తినకూడదు.

ఇవి వద్దు..: ఉదయం టీ, కాఫీ తాగేవారు చక్కెర లేకుండా తాగితే మంచిది. లేదా బ్లాక్ టీ, బ్లాక్ కాఫీ, లెమన్ టీ సేవించవచ్చు. వీటిల్లోనూ చక్కెర కలపకుండా తాగాలి. కావాలంటే కాస్త నిమ్మరసం, తేనె కలిపి తాగవచ్చు. అలాగే ప్రాసెస్ చేయబడిన పండ్ల రసాలు, స్టోర్‌లలో కొనుగోలు చేసిన స్మూతీలు, చక్కెర ఎక్కువగా ఉండే పెరుగుకు సంబంధించిన ఆహారాలు, నూనె పదార్థాలు, వేపుళ్లు, రాత్రి మిగిలిన కూరలు, కొవ్వు ఆహారాలు, అన్నం వంటి వాటిని ఉదయం ఎట్టి పరిస్థితిలోనూ తినకూడదు. ఇవన్నీ అనారోగ్యాలను కలగజేస్తాయి. వ్యాధులకు మూల కారణం అవుతాయి. కనుక ఉదయం మీరు తినే ఆహారం ఆరోగ్యవంతమైనదిగా, పోషకాలను, శక్తిని అందించేదిగా ఉండాలి. అప్పుడు మీరు యాక్టివ్‌గా ఉండడమే కాదు, ఎలాంటి రోగాలు రాకుండా సురక్షితంగా ఉంటారు. ఆయుర్దాయం కూడా పెరుగుతుంది.

## పిల్లలతో ఇవి తాగించండి..




**వేసవిలో పిల్లలను హైడ్రేటెడ్‌గా ఉంచడం చాలా ముఖ్యం. శీతల పానీయాలకు బదులుగా, ఇంట్లో తయారుచేసిన పండ్ల రసాలను ఇవ్వాలి. వేసవిలో పిల్లలకు ఇవ్వడానికి అనువైన 4 ప్రత్యేక రకాల జ్యూస్‌లు ఉన్నాయి.**

నారింజ రసం : నారింజ రసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది పిల్లల రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. హైడ్రేటెడ్‌గా ఉంచడంలో కూడా దోహదపడుతుంది.

పుచ్చకాయ రసం : వేసవిలో పిల్లలకు పుచ్చకాయ రసం మంచి ఎంపిక. పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది పిల్లలను హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, పుచ్చకాయ రసంలో విటమిన్ సి, లైకోపీన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి పిల్లల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పుచ్చకాయ రసం పిల్లల కడుపును చల్లగా ఉంచుతుంది. పిల్లలు రోజంతా తాజాగా ఉంటారు.

బొప్పాయి రసం : బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సహాయ పడుతుంది. దీనితో పాటు, బొప్పాయి రసంలో విటమిన్ సి, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి పిల్లల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బొప్పాయి రసం తయారు చేసి పిల్లలకు ఉదయం, సాయంత్రం ఇవ్వవచ్చు.

ద్రాక్షపండు రసం : పిల్లలకు ద్రాక్ష రసం అంటే చాలా ఇష్టం. పిల్లలకు కూల్ డ్రింక్‌కు బదులుగా ద్రాక్ష రసం ఇవ్వొచ్చు. ద్రాక్షలో పొటాషియం, విటమిన్ సి ఉన్నాయి. ఇవి పిల్లల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దీనితో పాటు ద్రాక్ష రసం హైడ్రేటెడ్‌గా ఉంచడంలో కూడా సహాయ పడుతుంది.



# వాటర్ యాపిల్స్‌ను అంత తేలిగ్గా తీసుకోకండి..

## వీటితో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..!

వాటర్ యాపిల్.. దీన్నే రోజ్ యాపిల్ లేదా వ్యాక్స్ యాపిల్ అని కూడా పిలుస్తారు. ఒకప్పుడు ఇవి కేవలం విదేశాల నుంచి మాత్రమే దిగుమతి అయ్యేవి. కానీ ఇప్పుడు మన దగ్గర కూడా ఈ పండ్లను పండిస్తున్నారు. వాటర్ యాపిల్ పేరుకు తగినట్లుగానే 90 శాతం మేర నీటిని కలిగి ఉంటుంది. ఇవి పండనప్పుడు ఆకుపచ్చగా, బాగా పండినవి పింక్ రంగులో ఉంటాయి. ఈ పండ్లు కాస్త చప్పగా ఉంటాయి. కానీ ఇవి అందించే ఆరోగ్య ప్రయోజనాలు అద్భుతమనే చెప్పాలి. వాటర్ యాపిల్స్‌ను తినడం వల్ల శరీరానికి నీరు లభించడమే కాదు, అనేక రకాల విటమిన్లు, మినరల్స్‌ను కూడా పొందవచ్చు. ఈ పండ్లలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వాటర్ యాపిల్స్‌ను తినడం వల్ల శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలోని వేడి తగ్గిపోతుంది.

**జీర్ణ వ్యవస్థకు..:** వాటర్ యాపిల్‌లో విటమిన్లు సి, ఎ, ఇ, బి1, బి2, బి3 సమృద్ధిగా ఉంటాయి. అలాగే పొటాషియం, క్యాల్షియం, మెగ్నిషియం, ఐరన్, జింక్, కాపర్, మాంగనీస్ కూడా అధికంగా లభిస్తాయి. వాటర్ యాపిల్స్‌లో ఉండే విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది తెల్ల రక్త కణాలు పెరిగేలా చేస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలను తగ్గిస్తుంది. వాటర్ యాపిల్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది. ప్రీ బయోటిక్ ఆహారంగా ఈ పండ్లు పనిచేస్తాయి. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చూస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థలో ఆహారం కూడా సులభంగా కదులుతుంది. అలాగే మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది.

**షుగర్ లెవల్స్ తగ్గేందుకు..:** డయాబెటిస్ ఉన్నవారికి వాటర్ యాపిల్స్ ఎంతో మేలు చేస్తాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అంత త్వరగా పెరగవు. ఈ పండ్లలో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారు తరచూ వాటర్ యాపిల్స్‌ను తింటే ఫలితం ఉంటుంది. అలాగే వాటర్ యాపిల్స్‌లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కొవ్వు ఉండదు. సోడియం కూడా ఉండదు. ఫైబర్, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. బీపీని నియంత్రణలో ఉంచుతాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. హార్ట్ ఎటాక్‌లు రాకుండా నివారించవచ్చు. వాటర్ యాపిల్స్‌లో ఉండే నియాసిన్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించేందుకు పనిచేస్తుంది. అందువల్ల ఈ పండ్లను తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**క్యాన్సర్ రాకుండా..:** వాటర్ యాపిల్స్ లో అధికంగా ఉండే విటమిన్లు సి, ఎ, ఫినోలిక్ సమ్మేళనాలు యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. ఇవి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. వాటర్ యాపిల్స్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి చర్మానికి సూర్య కిరణాల వల్ల జరిగే నష్టాన్ని నివారిస్తాయి. కాలుష్య కారకాలు, ఫ్రీ ర్యాడికల్స్ వల్ల చర్మానికి కలిగే హాని తగ్గుతుంది. వాటర్ యాపిల్స్‌ను తినడం వల్ల ప్రారంభ దశలో ఉండే క్యాన్సర్‌ను సులభంగా తగ్గించవచ్చని పరిశోధకులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇలా వాటర్ యాపిల్స్‌ను తరచూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.


# లో బీపీ లోతుపాతులు

చాలామంది అధిక రక్తపోటు (హైపర్‌టెన్షన్)తో బాధపడుతుండటం తెలిసిన విషయమే. అయితే, కొంతమంది మాత్రం లో బీపీతో బాధపడుతుంటారు. దీన్ని వైద్య పరిభాషలో హైపోటెన్షన్ అంటారు. రక్త పీడనం స్థాయిలు సాధారణం కంటే తక్కువకు పడిపోయినప్పుడు ఈ స్థితి తలెత్తుతుంది. అంటే బీపీ 90/ 60 ఎంఎం హెచ్‌జీ కంటే తక్కువగా నమోదవుతుంది. లో బీపీ వివిధ కారణాల వల్ల తలెత్తు తుంది. డీహైడ్రేషన్, గుండె సమస్యలు, వాడుతున్న మందులు లాంటివి లో బీపీకి కొన్ని కారణాలు. కొన్ని లక్షణాలను గుర్తిస్తేలో బీపీని పసిగట్టవచ్చు.

అవేంటంటే తలతిప్పడం: లో బీపీకి చాలా సాధారణమైన సంకేతం తలతిప్పడం(కండ్లుతిరగడం) లేదాతల తేలిగ్గా ఉండటం.మరీ ముఖ్యం గా తొందరగా లేచే ప్రయత్నం చేసినప్పుడు ఇలా ఉంటుంది. రక్తపోటు స్థాయిలు అకస్మాత్తుగా పడిపోవడంతో మెదడుకు రక్త ప్రసారం తగ్గిపోతుంది. దీంతో తల తిరిగినట్టుగా లేదా అస్థిరంగా అనిపిస్తుంది.

మసక మసగ్గా కనిపించడం: చూపు మసకగా, తెరలుగా కనిపించడం కూడా లో బీపీ సంకేతమే. రక్తపోటు అకస్మాత్తుగా పడిపోయినప్పుడు ఇలా జరుగుతుంది. మెదడులాగా కండ్లకు కూడా నిరంతరం రక్త సరఫరా జరుగుతూ ఉండాలి. అయితే, రక్తపోటు స్థాయిలు పడిపో యినప్పుడు కండ్లు ఆక్సిజన్‌ను సరిపోయినంతగా స్వీకరించ లేవు. ఇది చూపునకు సంబంధించిన సమస్యలకు దారితీస్తుంది.

అలసట బలహీనత: లో బీపీ ఉన్నప్పుడు ఎడతెగని అలసట, కండరాల బలహీనత పీడిస్తాయి. రక్తపోటు స్థాయిలు పడిపోవడంతో మన శరీరంలోని అవయవాలు, కండరాలు తగినంత ఆక్సిజన్‌ను, పోషకాల ను గ్రహించలేవు. దీంతో అలసటగా, నిస్త్రాణగా అనిపిస్తుంది.





చల్లటి పాలిపోయిన చర్మం: రక్తపోటు పడిపోయినప్పుడు మన శరీరం మెదడు, గుండె లాంటి కీలకమైన అవయవాలకు రక్తాన్ని పంపించడం మీద దృష్టి సారిస్తుంది. ఇది చర్మం, చేతులు, కాళ్లు పాలిపోవడానికి, చల్లబడటానికి దారితీస్తుంది. చర్మం కూడా చెమటగా, జిగటగా తయారవుతుంది. శరీరం ఉష్ణోగ్రతను క్రమబద్ధం చేసే ప్రయత్నం చేస్తుంది కాబట్టి, ఇలా జరుగుతుంది.

గుండె కొట్టుకోవడం క్రమం తప్పడం: రక్తపోటు స్థాయిలు పడిపోయినప్పుడు రక్త ప్రసారం సరిగ్గా జరగడానికి గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. ఇది గుండె కొట్టుకోవడాన్ని క్రమరహితంగా లేదంటే బాగా వేగంగా మారుస్తుంది. ఇది ఒక్కోసారి తక్కువ, మరీ తక్కువ శ్వాస (షాలో బ్రీతింగ్)తో కూడా జరగవచ్చు. బీపీ అంటే మన శరీరంలో ధమనుల్లో రక్తం ప్రవహించే పీడనం. గుండె కొట్టుకున్నప్పుడు రక్తం ధమనుల్లో చేరుతుంది. వీటి ద్వారా శరీరం అంతటికీ ప్రసారమవుతుంది. అయితే, మన రక్తపోటు అన్నివేళలా ఒకేలా ఉండదు. వయసు, మందులు తదితర కారణాల వల్ల అది మారుతూ ఉంటుంది. ఇక పైన వివరించిన లో బీపీ లక్షణాలను గుర్తించిన వెంటనే వైద్యుణ్ని సంప్రదించి, తగిన చికిత్స తీసుకోవాలి.

# ఎండలో పావుగంటైనా..

నమస్తే మేడం. వేసవిలో ఎండలు ఎక్కువగా ఉంటాయి కదా! ఇతర దేశాల్లాగే మనమూ ఈ సమయంలో శరీరానికి విటమిన్-డిని ఎక్కువగా అందించవచ్చా. అలా అయితే ఏ సమయంలో ఎండలో గడపాలి. దాన్ని శోషించుకునేందుకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుపగలరు. మనది సమశీతోష్ణ మండలం. చక్కగా సూర్యుడు ప్రతిరోజూ ఉదయించి ఎన్నో గంటలు ఉంటాడు. నిజానికి ఇలాంటి వాతావరణంలో విటమిన్-డి లోపం రాకూడదు. కానీ మనం కేవలం నీడ పట్టునే ఉండటం వల్ల ఈ సమస్య వస్తుంది. సహజంగా సూర్యకాంతి నేరుగా చర్మానికి తాకినప్పుడు శరీరంలో విటమిన్-డి ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఒక రోజులో కనీసం పావుగంట ఇలా శరీరం మీద ఎండ పడేలా చూసుకోవాలి. భారతదేశంలో ఉన్నవాళ్లకు ఏడాదంతా విటమిన్-డి వస్తుంది.





మంచు దేశాల్లోలాగా మనకు ఎండకాలంలో మాత్రమే ప్రత్యేకంగా ఇది అందుతుంది అన్నది ఏం ఉండదు. కాకపోతే వేసవిలో పగటి సమయం ఎక్కువగా ఉండటం వల్ల సాధారణం కన్నా ఎక్కువగా ఎండకు ఎక్స్‌పోజ్ అవుతాం. కాబట్టి ఈ సమయంలో విటమిన్ స్థాయులు పెరుగుతాయి. ఇక, వేసవిలో విటమిన్-డి కావాలనుకున్నప్పుడు ఉదయం ఆరున్నర ఏడు నుంచి తొమ్మిది గంటల మధ్య, సాయంకాలం అయిదు తర్వాత ఎండలో ఉండటం మంచిది. వేడి ఎక్కువ ఉన్న సమయంలో బయటికి వెళ్లకపోవడమే ఉత్తమం. లేకపోతే శరీరం డీ హైడ్రేషన్ బారినపడే ప్రమాదం ఉంటుంది. ఇక విటమిన్-డి శోషణలో చర్మపు రంగు అన్నది కూడా ముఖ్యమే. అంటే లేత రంగు చర్మ ఛాయ ఉన్నవాళ్లతో పోలిస్తే ముదురు రంగు చర్మం ఉన్నవాళ్లలో డి విటమిన్ శోషణకు ఎక్కువ సమయం పడుతుంది. అందుకే తెల్లవాళ్లతో పోలిస్తే మనలాంటి ఆసియా దేశాల వారు మరికాస్త ఎక్కువ సేపు ఎండలో గడపాలి. అలాగే విటమిన్-డి మన శరీరంలో సమృద్ధిగా తయారవ్వాలంటే పండ్లూ, ఆకుకూరలూ, మాంసకృత్తులూ కలగలిపిన సమతులాహారం తీసుకోవడం తప్పనిసరి.

# రుద్రేశ్వరాలయంలో ఘనంగా ఏకాదశి రుద్రాభిషేకాలు..

## ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

చారిత్రిక రుద్రేశ్వర స్వామి వారి వేయి స్తంభాల దేవాలయంలో సోమావతి అమావాస్య పురస్కరించుకొని రుద్రేశ్వరా లయంలో ఏకాదశ రుద్రాభిషే కాలు నిర్వర్తించిన సందర్భంలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కూడా) చైర్మన్ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకటరామిరెడ్డి దేవాలయాన్ని సందర్శించి రుద్రేశ్వర స్వామికి రుద్రాభిషేకం నిర్వర్తించుకున్నారు. అనంతరం వారికి ఆలయ నాట్య మండ పంలో తీర్థప్రసాదాలు స్వామి వారి శేష వస్త్రాలు బహుకరించ డం జరిగినది. ఈ సందర్భంగా చారిత్రిక ప్రదేశమైనా ఈ దేవాలయానికి ముందు భాగంలో కూడా నిధులతో అభివృద్ధి పరుస్తామని చుట్టూ ఉన్న గృహ యజమానులం దరికీ సమాచారాన్ని తెలియ జేయడం జరిగిందని, త్వరలో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామని దేవాలయం చుట్టూ ఆహ్లాదకరంగా ఉండే విధంగా గార్డెన్ ఏర్పాటు చేసి దేవాల యానికి వచ్చే భక్తులకు పార్కింగ్ సమస్య లేకుండా తీరుస్తామని ఆయన పేర్కొన్నా రు.

ఈరోజు వేలాది మంది మార్వాడి మహిళా భక్తులు దేవాలయ ప్రాంగణంలో గల రావి చెట్టుకు పూజలు నిర్వహించుకోవడం దీపాలు వెలిగించుకోవడం జరిగింది. సనాతన ధర్మంలో ప్రకృతి ఆరాధనకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని ఈ సృష్టిలో అనువ ణువులో భగవత్ చైతన్యాన్ని దర్శించడం మన సాంప్రదాయ ప్రత్యేకత. సమస్త వృక్షరాశిని భగవంతుని అంశంగా పూజించటం అనాదిగా కొనసాగుతుంది. ప్రాణ శక్తిగా ప్రవహించే జీవత్వానికి దైవ స్పర్శ ప్రధాన అంశం ప్రాణశక్తి చెట్లు మొక్కల ద్వారా లభిస్తుం దని మన నమ్మకం అందుకే భారతీయు లు అనాదిగా వృక్షాలను పూజిస్తుంటారు. ఈరోజుతో వేసవి సెలవులు ముగిసి కొత్త విద్యా సంవత్స రం మొదల వుతున్నందున భక్తులు తమ పిల్లలతో కూడుకొని పాఠశాలలకు వెళ్లే ముందు స్వామివారిని దర్శించుకోవడం విశేషం. మన దేశం విద్యలకు పుట్టినిల్లు ప్రపంచమంతా అజ్ఞానంద కారంలో కొట్టుమిట్టా డుతున్న ప్రాచీన కాలంలోనే తమ విజ్ఞానజ్యోతులను విశ్వమంత టికి ప్రసరింపజేసిన ఖ్యాతి ఈ దేశానికి ఉంది. వైదిక కార్యక్రమా లను ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మణికంఠ శర్మ అవధాని, ప్రణవ్ నిర్వర్తించారు. ఆలయ సిబ్బంది మధుకర్, రామకృష్ణ, రజిత, పాల్గొన్నారు.

# మీసేవ ద్వారానే ధర్మపురి ఆలయానికి ప్రత్యేక గుర్తింపు..

## ధర్మపురి ఆలయ స్వీపర్లకు ప్రొసిడింగ్స్ అందించిన మంత్రి అడ్లూరి..

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పనిచేస్తున్న స్వీపర్ల సేవ ద్వారానే ఆలయానికి దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐఎస్ఓ గుర్తింపు లభించిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి దేవాలయంలో పనిచేస్తున్న 15 మంది స్వీపర్లకు సంబంధించిన వేతన పెంపు ప్రెసిడెంట్ లక్ష్మణ్ కుమార్ ధర్మపురిలో అందజేశారు.

ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వీపర్లుగా పనిచేస్తున్న 15 మందికి గతంలో నెలకు రూ. 8వేల నుండి 9వేల వరకు చెల్లిస్తుండగా మంత్రి అడ్డూరి చెరువుతో స్వీపర్ల వేతనాలు నెలకు రూ. 12వేలకు పెంచుతూ ఇటీవల దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వుల ప్రకారం ఆలయంలో పనిచే స్తున్న 15మంది స్వీపర్ల వేతనాలు రూ. 12 వేలకు పెరిగింది.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ గతంలో ఇచ్చిన



మాట ప్రకారం ఆలయంలో పనిచేస్తున్న స్వీపర్ల వేతనాలు పెంచడం జరిగిందని మంత్రి తెలిపారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఐఎస్ఓ గుర్తింపు రావడానికి స్వీపర్లు ప్రధాన భూమిక పోషించారని మంత్రి అన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. తమ వేతనాల పెంపు కృషి చేసిన మంత్రి అడ్లూరికి ఈ సందర్భంగా స్వీపర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి జనత వారధిలో భాగంగా పలు సమస్యలపై కలెక్టర్, ఎస్పిలను కలిసి వినతి పత్రాలు సమర్పించిన బిజెపి నాయకులు..



ప్రత్యక్ష సాక్షి పోలవరం

భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు జనతా వారధి కార్యక్రమంలో భాగంగా ప్రజలు పడుతున్న కష్టాలను దృష్టిలో పెట్టుకుని సోమ వారం పోలవరం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ దినేష్ కుమార్ కు పోలవరం జిల్లా బీజేపీ జనతా వారిది కన్వీనర్ కుండ్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు పడుతున్న కష్టాలు ఇబ్బం దులు, రైతులకు గిడ్డంగుల సదుపాయాలు కల్పించాలని, సామాన్య ప్రజల అత్యవసర వస్తువులు మరియు కూర గాయల రేట్లు పెరుగుదల, ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు రోజు కూలికి వెళ్తే గాని పొట్ట గడవని తరుణంలో కూర గాయల ధరలు, నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రణ లోపం, తక్షణం అన్ని మండ లాల్లోనూ తాసిల్దార్లు, గ్రామ పంచాయతీ అధికారులు దీనిపై దృష్టి పెట్టాలని, ఏజెన్సీ 12 మండలాల్లోనూ రైతు బజార్లను ఏర్పాటు చేయా లని, వివిధ పనుల మీద ప్రభుత్వ కార్యాలయాలకు, వచ్చే గిరిజనలకు, గిరిజన మహిళలకు సరైన మరుగు దొడ్లు వసతులు లేవని వెంటనే కల్పించాలని ఆయన కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో యువత సైబర్ మోసాలకు గురవుతున్నారని, సైబర్ నేరాలపై యువతకు అవ గాహన సదస్సులు కల్పించా లని, నిఘా బృందాలను ఏర్పాటు చేయాలని, పోల వరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ కు వినతిపత్రం సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఈరోజు స్వప్న కుమారి దేవిపట్నం మండల అధ్యక్షులు కారం రామన్న దొర, బిజెపి నాయకులు అరగాటి వీరభద్ర రెడ్డి, పండు తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యా సంవత్సరానికి అమావాస్య అవరోధమా..



దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్

మల్లాపూర్ మండలంలోని విద్యాశాఖ అధికారి కేతిరి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠశాలల మౌలిక వసతు లన్నిటిని విద్యార్థులకు అనుగుణంగా ఏర్పాటు చేసి, అన్ని గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు నూతన ఉత్సాహంతో సోమవారం ప్రారంభమైన పాఠశాల ప్రాంగణాలు పండగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. అయితే ఈ నూతన విద్యా సంవత్సరం అమావాస్య రోజు ప్రారంభించడం వలన విద్యార్థుల తల్లిదండ్రులు ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. ఉపాధ్యాయులందరూ ఎప్పటిలాగే కొత్త అడ్మిషన్లను పెంచడం కోసం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ అడ్మిషన్లు పెంచే ప్రయత్నం చేశారు. కొత్త విద్యా సంవత్సరానికి ఆహ్వానాన్ని పలుకుతూ పాఠశాలలో మామిడి తోరణాలు కట్టి ,పిల్లలతో ప్రత్యేకమైన కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు. పాఠశాలల లోని గోడలకు రంగులు వేసి, ఫర్నిచర్లను శుభ్రం చేసి, పరిసరాలను విద్యార్థులకు అనుగుణంగా ఏర్పాటు చేయడం వలన ఆయా గ్రామాలలోని పాఠశాలలను చూసిన ప్రజలందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సాతారం గ్రామ సర్పంచ్ పోతువేని నారాయణ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని, గత కొంతకాలంగా విద్యార్థులు సాధిస్తున్న విజయాలే అందుకు నిదర్శనం అని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఆలోచిస్తూ పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని తెలియజేస్తూ, విద్యాశాఖ అధికారి కేతిరి దామోదర్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట..

బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో సోమవారం అంగన్వాడి కేంద్రాలు పునర్ ప్రారంభం కావడంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలలో 2.5 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారుల నమోదును వంద శాతం పెంచడమే ఈ ప్రత్యేక డ్రైవ్ లక్ష్యం. ఉచిత యూనిఫామ్‌ల పంపిణీ ఈ కార్యక్రమం కింద అంగన్‌వాడీ కేంద్రంలో చేరే ప్రతి చిన్నారికి ప్రభుత్వం తరపున రెండు జతల ఆకర్షణీయమైన యూనిఫామ్‌లను ఉచితంగా అందజేస్తారు. ఆటపాటల ఆధునిక విద్య చిన్నారుల మేధోవికాసం కోసం సుమారు 57 రకాల ఆధునిక ఆట మరియు విద్యా వస్తువులతో కూడిన 'లెర్నింగ్ కిట్స్' మరియు సరికొత్త పాఠ్యపుస్తకాలను కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. పౌష్టికాహార భరోసా అంగన్‌వాడీకి వచ్చే పిల్లలందరికీ ప్రతిరోజూ ఉదయం పాలతో పాటు అత్యంత రుచికరమైన, శుభ్రమైన వేడి వేడి అన్నం, పప్పు మరియు కోడిగుడ్లను మెనూ ప్రకారం అందిస్తారు. ఉచిత ఆరోగ్య పర్యవేక్షణ కేంద్రాల్లో చేరిన పిల్లలకు క్రమం తప్పకుండా ఎత్తు, బరువుల కొలత తీయడంతో పాటు సమయానికి వ్యాక్సినేషన్ మరియు ఉ



చిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. స్కూల్ రెడీనెస్ సర్టిఫికేట్, అంగన్‌వాడీలో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసుకుని ఒకటో తరగతిలోకి వెళ్లే పిల్లలకు ప్రభుత్వం అధికారికంగా విద్యారంభ ధృవీకరణ పత్రాలను అందజేస్తుంది. తల్లిదండ్రులకు విజ్ఞప్తి, ప్రైవేట్ ప్లే-స్కూల్స్ ఫీజుల భారం నుంచి తప్పించుకుని, ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రాల్లో కల్పిస్తున్న ఈ ఉచిత కార్పొరేట్ స్థాయి వసతులను, నాణ్యమైన చదువును స్థానిక తల్లులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. కార్యక్రమంలోపాల్గొన్నవారు నంచర్ల .గ్రామపంచాయతీ సెక్రటరీ, పద్మ గ్రామ సర్పంచ్ కుంటల వనజ శ్రీనివాస్, అంగన్వాడి టీచర్లు ఎడ్ల ఉమారాణి, కుంటాల పద్మ, లింగంపల్లి అనిత, ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మెట్‌పల్లి తహసీల్దార్ సంతకం ఫోర్జరీ కేసులో నిందితులు నలుగురు అరెస్ట్..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయ అధికారిక ముద్రలు తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ పత్రాలు సృష్టించి భూమి రిజిస్ట్రేషన్‌కు పాల్పడిన కేసులో మెట్‌పల్లి పోలీసులు కీలక పురోగతి సాధించారు ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి నేరానికి ఉపయోగించిన కంప్యూటర్ పరికరాలు రబ్బరు స్టాంపులను పోలీసులుహొహొస్వాధీనం చేసుకున్నారు గత నెలలో అరపేట శివారులోని సర్వే నెం 191లో ఉన్న 8 గుంటల భూమికి సంబంధించి తహసీల్దార్ కార్యాలయం జారీ చేయని ఆబాది సర్టిఫికేట్‌ను నకిలీగా తయారు చేసి తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి తప్పుడు రిజిస్ట్రేషన్ చేసినట్లు మెట్‌పల్లి తహసీల్దార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు..

ఈ కేసును జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకుహొహొమెట్‌పల్లి డీఎస్పీ రాములు పర్యవేక్షణలో మెట్‌పల్లి ఎస్సై సీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది విచారణలో మొత్తం ఆరుగురు నిందితులు ఈ నేరానికి పాల్పడినట్లు గుర్తించారు ఈ నేపథ్యంలో రాజుల దేవి నర్సయ్య కలికోట వేణు లోలపు గణేష్‌హొహొపాకాల రాకేష్ అనే నలుగురిని పోలీసులు అరెస్ట్ చేసి మెట్‌పల్లి కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం వివాదాస్పద భూమిని విక్రయించేందుకు నిందితులు పరస్పరం కుమ్మక్కై కుట్ర పన్నారు తహసీల్దార్ కార్యాలయం ఆబాది సర్టిఫికేట్ జారీ చేయడానికి నిరాకరించడంతో డాక్యుమెంట్ రైటర్ పాకాల రాకేష్ తన




కంప్యూటర్‌లో నకిలీ ఆబాది సర్టిఫికేట్ రూపొందించాడు అంగారి శంకర్ నకిలీ రబ్బరు స్టాంపులు తయారు చేసి సహకరించగా ఆ నకిలీ పత్రాల ఆధారంగా మెట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బెజ్జారపు మధుసూదన్ పేరుపై భూమి రిజిస్ట్రేషన్ జరిగినట్లు వెల్లడైంది ఈ వ్యవహారంలో రాజుల దేవి నర్సయ్య కలికోట వేణు లోలపు గణేష్‌హొహొబెజ్జారపు మధుసూదన్ ఆర్థిక లాభం పొందినట్లు విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు మరో ఇద్దరు నిందితుల కోసంగాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సమాచారం ఈ సందర్భంగా మెట్‌పల్లి పోలీసులు ప్రజలకు కీలక సూచనలు చేశారు భూముల కొనుగోలు సమయంలో సంబంధిత ప్రభుత్వ రికార్డులు ధృవపత్రాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు ప్రభుత్వ పత్రాలను ఫోర్జరీ చేయడం నకిలీ ధృవపత్రాలు తయారు చేయడం వాటిని వినియోగించడం వంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# పాఠశాల అభివృద్ధి కోసం సహకారం ఉంటుంది..

## కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని శివాజీ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూత్ర శాలలు లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారు అని మెట్ పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్‌హొహొతెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్‌హొహొకోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావుహొహొదృష్టి కి తీసుకరాగా జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి నిధులు మంజూరు చేపించగా పని పూర్తి కావడంతో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మండల ఎంఈఓ మరియు పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభం చేశారు అనంతరం పాఠశాలలో పదవ తరగతి లో అధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు శాలువాతో జువ్వాడి నర్సింగ్ రావు సన్మానం చేశారు అనంతరం రాష్ట్ర అథ్లెటిక్స్ లో గెలపొందిన విద్యార్థుల కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు అథ్లెటిక్స్ లో గెలిచిన ఒక విద్యార్థినికి ఎక్కువహొహొకంటి చూపు సైట్‌హొహొఉండి ఇబ్బంది పడుతున్న అని జువ్వాడి నర్సింగ్ రావు కి తెలపగ విద్యార్థిని కంటి వైద్యశీ హైదరాబాద్ లో నేను చేపిస్తాను అని తెలుపగా విద్యార్థి భావోద్వేగానికి గురైందిహొహొహైదరాబాద్ కి విద్యార్థిని వారి తల్లిదండ్రులను తీసుకొని రావాలిని మున్సిపల్ వైస్ చైర్మన్‌హొహొతీసుకొనిరావాలని కోరారు పాఠశాల అభివృద్ధి కోసం నేను అన్ని విధాలాగా సహకారం అందిస్తానని అని జువ్వాడి నర్సింగ్ రావుహొహొఅన్నారు

# మహా మనిషి మండల రాములు ఇక లేరు..

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

మండల పరుశరాములు, నరసింహారాములు గారి తండ్రిగారైన "కీ.శే. మండల రాములు" మృతదేహానికి 42 వడివిజన్ మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, బిజెపి రాష్ట్ర సాశీస్కృతిక విభాగం ఇంచార్జి కొల్లూరి యోగానందు, మిత్ర పరపతి సంఘం కమిటీ సభ్యులు జనతా పరపతి సంఘం కమిటీ సభ్యులు మాజీ కార్పొరేటర్ కొంతం తారా మోహన్, కేడల పద్మ జనార్ధన్ నాయిని అశోక్ టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె వేణుగోపాల్, దామరగుట్టల సిమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు షేర్ల అనిల్ కుమార్ పూర్వ మిత్ర పర్వస్ సంఘం కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దామెరకొండ కరుణాకర్, బొలుగుద్దు అనిల్ కుమార్, జీనుక రమేష్, విలాసాగరం శ్రీనివాస్, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు బొలిశెట్టి కమలాకర్ గుండు బాబురావు గుండె కిరణ్ తదితరులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించినారు.



# మెట్‌పల్లిలో సెంట్రల్ రూఫ్ లైటింగ్ పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మెట్‌పల్లి సెంట్రల్ రూఫ్ లైటింగ్ పనులను పర్యవేక్షించారు అనంతరం చైర్మన్ మాట్లాడుతూ పట్టణ సుందరీకరణలో భాగంగా సెంటర్ లైటింగ్ స్తంభాల చుట్టూ రూఫ్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని పనులను పర్యవేక్షించడం జరిగిందని రాత్రి రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్‌హొహొడి ఈ నాగేశ్వరరావుహొహొసానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com